# శ్రీ పా శ్రీ

"అమ్మగారూ!" అంటూ తలుపు చప్పుడుచేశాడు. ఎవరబ్బా అనుకుంటు అప్పుడే చిన్నకునుకు పడుతున్న నిర్మల తలుపు తీసింది కళ్ళు నులుపుకుంటూ. ఎండ ఎక్కువగా వుందేమో ఒక్కమారు వెలుతురు చూసిన ఆమె కళ్ళు మెరిశాయి. ఎదురుగా ఓ కుర్రాడు చేతిలో రెండు పొట్లాలు పుచ్చుకుని తనవంకే........ చూస్తున్నాడు.

ఎవరుకావాలి? అన్నట్లు చూచాయి ఆమె కళ్ళు. "అమ్మా బాబుగారు ఇవి పంపించారమ్మా" అంటూ తన చేతిలో వున్న పొట్లాలు ఆమె కందించాడు. ఏమిటన్నట్లు వాటికేసి చూపిందామె. ఇంతలో ఆ కుర్రవాడు "అమ్మా ఇందాకేమో బాబుగారు మా హోటలులో కాఫీ త్రాగడానికి వచ్చి పొట్లాలుకట్టి యింటికి పంపించమన్నారుట. మా ప్రొప్రయిటరుగారు ఇది నా చేత పంపించారు." అంటూ ఆమె మాటలు వినిపించుకోకుండానే బయటకు పరిగెత్తాడు. ఏమిటో ఈరోజు విశేషం? ఇంట్లో చెప్పకుండానే పంపించారు. అని అనుకుంటూ మెల్లగా తలుపువేసి ఇంట్లోకి నడిచింది నిర్మల. బద్ధకంగా ఒళ్ళువిరుచుకుంటూ టేబుల్ మీద పొట్లాలుంచి బాత్ రూమ్ లోకెళ్ళి ముఖం కడుక్కుంది. అప్పుడు సుమారు మూడవుతుంది. ఎండ తీక్షణంగా వుంది. ముఖం తుడుచుకుంటూ ఈరోజు శ్రీవారు కాఫీకి రారన్నమాట. కాఫీ కొంచెం ఆలస్యంగా చేసినా ఫర్వాలేదు. తనకేగా! అని అనుకుంటూ పొట్లాలు రెండు విప్పింది. ఒకటి తీపి, ఇంకొకటి కారమున్నూ. అరె! ఏమిటీ రోజు విశేషం. అనుకుంది నిర్మల మళ్ళీ. కారణం ఏమంటే తనుఅవూరు కాపరానికి వచ్చి సంవత్సరం అయింది. ఇలా చెప్పకుండ యింటికి పంపడం ఎప్పుడూ లేదు. రోజూ తనే యింటిదగ్గర ఫలహారం చేస్తే ఆఫీసునుండి వచ్చి ఫలహారంచేసి వెళ్ళటం అలవాటు. ఒకవేళ తనకివి శ్రీవారు పంపించ లేదోమో! అనుకుంది నిర్మల. అలా అనుకునేసరికి ఒక్కమారు భయం వేసింది, కాని అలా అనుకుందికి తనకీవూరు క్రొత్తకాదుగా. అని తనలోనే తృప్తిపడింది. "ఇవి నీకేనని నమ్ముతున్నావా?" అని తన అంతరాత్మ ప్రశ్నించింది. నాకేకాక మరెవరికి అనుకుంది. ఎందుకంటే తనకో ధైర్యంవుంది......... పొట్లాలు తెచ్చిన కుర్రాడు ఇంతకుముందు తన శ్రీవారితో కలసి పట్టుకు వచ్చాడు. అదీగాక ఇంతవరకు తన శ్రీవారు కాఫీకి రాలేదు.

ఏదో ఈరోజు శ్రీవారికి బుద్ధిపుట్టింది. చెప్పకుండా పంపించారు దానికింత ఆలోచనలేమిటి అని అనుకుంటూ ఆపొట్లాలు రెండూ కాళీచేసేసి ఓగ్లాసుడునీళ్ళు తృప్తిగా త్రాగింది.

రచన:

**జయశ్రీ**

సాయంకాలం అయిదయింది. ఎండ తగ్గకపోయినా మధ్యాహ్నమంత తీక్షణంగా లేదు. ఆఫీసులో పని ముగించుకుని ఇంటిదారి పట్టారు శ్రీవారు. తను నడుస్తున్నా ఆలోచనలన్నీ ఇంటిమీదే వున్నాయి. తను మధ్యాహ్నం ఇంటికి వెళ్ళి కాఫీ త్రాగడానికి వీలుపడలేదు అంతదూరం నడచి వెళ్ళటానికి ఎండని చూచి భయపడ్డాడు. తీరా తను వెళ్ళి, శ్రీమతిని తొందరపెట్టి నిలుచుని కాఫీ త్రాగే కన్నా కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ ఫలహారం చేస్తేనే తృప్తిగా వుంటుంది తనకి అయినా, రోజూ కాఫీకి అలవాటుపడ్డ ప్రాణం వూరుకుంటుందా? అందుకే ఎంత ఎండఅయినా తను వెళ్ళక తప్పదు కాని ఈరోజు మాత్రం మరి ఇంటికి వెళ్ళలేక, దగ్గరగా వున్న హోటల్ కాఫీ త్రాగి, తన ప్రాణాలిని వూరుకునేలా చేసాడు. అందుకే ఏమో తన ఆలోచనలన్నీ ఇంటిమీదికే వెళ్ళాయి తనకు తెలియకుండానే శ్రీమతి చిరునవ్వు చూచేసరికి ఆలోచనలకి అంతరాయం గల్గింది.

"మధ్యాహ్నం మీరు పంపిన వన్నీ బాగున్నాయండి" అంది శ్రీమతి కంఠం. కుర్చీలో కూర్చొని బూట్లు విప్పుకున్న శ్రీవారు, ఏమిటన్నట్లు చూచారు శ్రీమతి వైపు.

"అదేమిటండీ అలా చూస్తారు? Sweet, Hot కూడా పంపారు. ఏమిటి విశేషం?" మధ్యాహ్నం నుండి. తన మనస్సులోవున్న సంశయాలన్నీ పోవాలని తన ఆతృత.

శ్రీవారికి Sweet Hot, వినపడగానే, ఏమిటేమిటీ రెండు ఒక్కమారే చేసావూ? నేను మధ్యాహ్నం రాకపోవటమే మంచిదన్నమాట. వేగంగా పట్రా" అని అంటూ రాబోయే Sweet. Hot ను నెమరు వేసుకుంటున్నారు.

"ఏమిటండీ మీ హాస్యానికి ఓ హద్దంటూ లేదా ఏమిటి?"

ఇందులో హాస్యాస్పదమైన విషయమేమిటో బోధపడలేదు శ్రీవారికి. చిరాకుగా "ఏమిటి?" అని సూటిగా ప్రశ్నించారు

జరిగినదంతా చెప్పి, "ఇప్పటికైనా అర్థం అయిందా శ్రీవారికి" అని అంటూ లోనికి పోబోయింది కాఫీ అందివ్వటానికి. షాక్ తినేవాడిలా అయి, అంతలోనే తేరుకుని. "ఆగు" అని అంది శ్రీవారి కంఠం. అంతే! ఆగింది నిర్మల అర్థంకాక, శ్రీవారి ముఖం చూస్తూ.

"నేనేం, మధ్యాహ్నం పంపలా, హోటలులో మట్టుకు కాఫీ త్రాగాను ఎవరు పంపారో ఏమో" నిర్మల నిర్ఘాంతపోయింది. ముందు శ్రీవారు హాస్య

మాడుతున్నారని. అనుకుందిగాని, వారి మాటలు తారస్థాయి అందుకోవటంలో తనే పొరబడ్డాననుకుంది తనకో క్రొత్త అనుమానం కల్గింది. ఎవరైనా రౌడీ గాళ్లు పంపేరేమో. ఎందుకంటే, తనీ వూరు రాగానే వింది. రెండూ మూడు మార్లు-రౌడీలాంటి వాళ్లు వున్నారని, ఏవేవో పోకిరీ వేషాలు వేస్తూ ఏడిపిస్తూ వుంటారని. మధ్యాహ్నం నుండి తను అనుమానిస్తునే వుంది గాని, శ్రీవారు వచ్చిన మీదట, తన ఆలోచన రౌడీలమీదకు పోయింది ఛీ! ఎంత పనయింది. అలా అని, శ్రీవారు ఇప్పటివరకు అనలేదు. అంటే ఇంకేమైనా వుందీ?

శ్రీవారికో అనుమానం వచ్చింది తను కాఫీత్రాగి బిల్లు చెల్లిస్తుంటగా హోటల్ ప్రొప్రయిటరు ఓ కుర్రాడిని కేక లేస్తున్నాడు. వాడేమో, పొట్లాలు ఒకళ్ళకిమ్మని పంపిస్తే వాళ్ళకివి అందలేదుట. పొరపాటున మరొకళ్ళకిచ్చాడని కేకలేస్తున్నాడు. ఆ సంఘటన జ్ఞాపకం వచ్చేసరికి ఆ పొరపాటు తన ఇంటిదగ్గరే జరిగిందని అనుకున్నాడు. అదే విషయం నిర్మలతో చెప్పాడు. నిర్మల తన ఆలోచనలనుండి తేరుకుని ''అదే అయివుంటుందండీ! ఆ కుర్రాడు పొరపాటున ఇక్కడకిచ్చి వుంటాడు. ఏదోలా మనమే పరిష్కారం చేసుకుని కుర్రాడికి డబ్బిచ్చేద్దాం....!''

''ఆ! పరిష్కారం! నువ్వు రోజూ ఇలా తింటూవుండు! నేనేదోలా పరిష్కారం చేస్తూవుంటా! అయినా బుద్ధి వుండక్కర్లే పంపేరూ అనగానే తినటమే. ఏమి ఆడగక్కర్లే?''

''నా తప్పేముందండి ఇందులో ....? ఓసారు ఆ కుర్రాడిద్వారా పంపారు. అలానే అనుకున్నా ఈరోజు కూడా. ఇలా అవుతుందని నాకేం తెలుసు?''

''చాల్లే. తినేసింది చాలక సమాధానం కూడానా?''

మధుకింకేమీ మాటాడలేదు. ఛ! ఎంతో సంతోషంగా వుండాల్సిన సాయంకాలం ఇలా అయింది. ఆరోజు "సినిమాకు" వెళదామనుకుంది శ్రీవారితో. అయినా తనకా అదృష్టం లేనందుకు లోపలే చాలా బాధపడింది వెధవ స్వీటు, హాటు ఎంతపని చేసాయి. ఏమనుకున్నా ప్రయోజనం లేదు అప్పుడు. శ్రీవారి కోపం తగ్గాలీ అంటే తను మాటాడకుండా వుండటమే మంచిది. అని అనుకుంది నిర్మల. ఇంతలోనే ఏదో జ్ఞాపకం వచ్చిందేమో శ్రీవారితో, ''ఏమండీ! ఈ విషయం మాత్రం మధుకు తెలియనివ్వకండి''అంది

''అలాగే లే''

మధు తన శ్రీవారికి కొంచెం దూరపు బంధువు. ఆ వూరు క్రొత్తగా వచ్చాడు. ఇల్లు ఇంకా దొరకలేదు. అందుకని శ్రీవారితోనే వుంటూ భోజనం మటుకు హోటల్‌లోనే చేస్తున్నాడు. చాలా సరదాగా మాటాడుతాడు ఎంత క్రొత్తవారితోనైనా సరే. నిముషంలో మాటలు కలిపి నవ్వుతూ నవ్విస్తూ వుంటాడు. వచ్చి నెలరోజులవకుండానే, నిర్మలతో ఎన్నాళ్ళనుంచో పరిచయం వున్న వాడిలా మాటాడుతూ, ఏవో మాటలు చెప్పి నవ్విస్తూ, నవ్వించేలా చేస్తాడు. నిర్మలకు మధుతో మాటాడాలనే ఏవో వాదనలు చేస్తూ వుంటుంది. నిర్మలను అత్తగారూ అని పిలుస్తూ, మాటల మధ్య ఏడిపించటం కూడా కద్దు. అందుకే మధ్యాహ్నం విషయం, మధుకు తెలియనివ్వద్దంది. తెలుస్తే ఇంకేమైనా వుందీ! అతనికి పత్రికలలో వ్రాయటంకూడా వచ్చు. తన విషయం ఏ పత్రికకైనా చిలవలు-పలువలుగా అల్లి రాసేస్తే తన గతేం కాను. నలుగురిలో నవ్వులు పాలు కాదూ?

ఒకవేళ మధు పంపేదేమో అనే ఆలోచన నిర్మలకు రాకపోలేదు. అలాగే జరిగే మాటుంటే, మధూనే రాత్రి ఏదో మాటలో బయటపడితే పర్వాలేదు. తనుగా ఈ విషయం మధుతో చెప్పకూడదనుకుంది నిర్మల.

పై విషయమే శ్రీవారితో చెపుదామని. ''మధేమో....''అని ఇంకేమో చెప్పబోతుంటే.

"ఏమిటండీ! అత్తగారూ? మధూ అంటున్నారు. మధుతో ఏమైనా పనుందా?'' అంటూ నవ్వు ముఖంతో ప్రత్యక్షమయాడు మధు.

''ఆఁ ఏమీలేదోయ్! నువ్వింకా రాలేదేమా అని అడుగుతున్నా'' అని తన సమయస్ఫూర్తికి తనే సంతోషిస్తూ లోనికి పోయింది నిర్మల.

ఆరాత్రి మధును జాగ్రత్తగా పరీక్షచేసింది. కాని మధునుండి తనే సమాధానం పొందలేకపోయేసరికి మరీ ఆరాటం హెచ్చింది. ఆ రాత్రంతా ఆలోచనలే. నిద్రకూడా లేదు సరిగ్గా. ఆఖరకు మధునే అడుగుదామనుకుంది. అమ్మో! ''నాకేం తెలీదండీ' అని మధు అంటే తను మధు దగ్గర చులకనయిపోదూ? వెధవ స్వీట్ హాట్‌ను నోరూరేలా తినేశాను..... అని మరోమారు తిట్టుకుంది.

మర్నాడు ఆలోచనలతోనే కాఫీ కలిపి శ్రీవారికి మధుకుయిద్దామని తెస్తున్న నిర్మలకు. "పాపం! నిన్న మధ్యాహ్నం ఓ కుర్రాడు ఏవేవో పొట్లాలు ఒకళ్ళకివ్వటానికి బదులు ఒకళ్ళకిచ్చి వచ్చాడుట ఆ కుర్రాడిని బాగా కోప్పడ్డాడు ఆ ప్రొప్రయిటరు. నేను రాత్రి భోజనంచేసి వస్తూ వుండే నాతో ఆ ప్రొప్రయిటరు అంటున్నాడు." కుర్రాళ్ళు సరిగా పనిచేయరని ఈ నష్టం ఎవరిస్తారని ఇంకేమేమో అన్నాడు, నాకేమో ఆ కుర్రాడిని చూస్తే జాలేసింది. అని అంటున్న మధు మాటలు వినిపించాయి.

"ఆఁ అనుకునంతా అయింది'' అప్రయత్నంగా వచ్చేయి నిర్మలనుండి. శ్రీవారి ద్వారా సంగతి తెలుసుకుని నిర్మలవైపు చూచాడు మధు. తప్పు చేసిన దానిలా ముఖం దించుకుంది నిర్మల.

(తరువాయి 25 వ పేజీలో)

సమక్షంలో ఆమె దేశభక్తి రగుల్కొవడం సురాజుద్దౌలాని కుట్రదారులు హత్యచేసి వసుంధరకు ఉరిశిక్ష విధించడముతో నాటకము ముగుస్తుంది.

రెండో నాటిక తుదిరేయి మొగలు చక్రవర్తి ఔరంగజేబు తుదిరేయిని వర్ణిస్తుంది నాటిక. ఆ తుదిరేయిన మృత్యుసమక్షంలో తను రాజరికాన్ని సంపాదించుకోవడానికి, నిలబెట్టుకోవడానికి చేసిన ఘోరకృత్యాలు తలుచుకు తలుచుకు కుమిలిపోతాడు. జీవితంలో ఎన్ని ఘోరకృత్యాలుచేసినా చివరకు పశ్చాత్తాప పడక తప్పదని నిరూపిస్తుందీ నాటిక.

—కె. వి.

## శ్రీ పార్టీ

(22 వ పేజీ తరువాయి)

"అత్తగారూ! మరేం బాధపడకండి. డబ్బులు నేనిస్తాను; ఆ ప్రొప్రయిటరు గారికి" అయినా మీరలా అని యింకేమో అనబోతుంటే కాఫీగ్లాసులతో ఇంట్లోకి పోయి వెంటనే తిరిగొచ్చి శ్రీ వారి తో "ఏమండీ! అయిందేదో అయింది. సంగతిప్పుడు తెలిసిందిగా. మీరు మా త్రం డబ్బులు యిచ్చేయండి. మధ్యన మధు యెందుకు ఇవ్వటం" అని అంది.

"ఆఁ ఇంత అయేక డబ్బులే ఇవ్వకుండా మానేస్తానా? నువ్వు తినటం తప్పిందా, నేనివ్వక తప్పిందా నేనివ్వక తప్పుతుందా? ఏదోలే!" అని అంటున్న శ్రీవారిమాటలు వినిపించు కోకుండానే లోనికిపోయింది నిర్మల.

ఆరోజు మధ్యాహ్నం కాఫీ కప్పుతో ప్రత్యక్షమయాడా కుర్రాడు నిర్మల ఇంటి ముందు. అప్పుడే తలుపుదగ్గరగా వేసి పడుకుందా మనుకుంటున్న నిర్మలకు ఆ కుర్రాడిని చూసేసరికి ఎక్కడలేనికోపం వచ్చింది. వెధవ- నిన్న అయిందిచాలక ఈరోజెందుకో వచ్చాడు, అని అనుకుంటు దగ్గరకు వచ్చేసరికి ఆ కుర్రాడు ఓ చీటీ అక్కడ పెడుతూ, కాఫీ, కప్పు క్రింద పెట్టి చక్కాపోయాడు.

నమిలి మింగేద్దామనుకున్న నిర్మలకు ఆ చీటీని ఆశ్చర్యంతో చూచి అందులో వ్రాసిన దాన్ని ఇలా చదువుకుంది.

"ప్రియమైన అత్తగార్కి హృదయ పూర్వక వందనములు....

మీరు నన్ను చాలాసార్లు పార్టీ చేయమన్నారు. ఎప్పుడూ అవకాశంలేక చేయ లేకపోతున్నాను. అదీగాక నా పార్టీజ్ఞాపకముండేలా చేయాలని సంకల్పించాను. నిన్నను మీరుతిన్న స్వీట్, హాట్ నాపార్టీ యేనని జ్ఞాపకం చెయ్య నవసరం లేదనుకుంటాను. వాటిని నెమరు వేసుకుంటు ఈ కాఫీ త్రాగేరంటే నాపార్టి పూర్తి అవుతుంది మరోలా భావించకండి. నే నీ విధంగా నైనా బాధ కల్గిస్తే క్షంతవ్యుడ్ని.

ఇట్లు, మీ అల్లుడు
"మధు"

—:o:—

## నీ బలమే
## నీ జాతిబలం

## ప్రకటన

మహారాజశ్రీ భీమవరం డి॥
మునసబు కోర్టులో
O. S. 296/50 E. P. 173/63
తుమ్మలపల్లి విశ్వేశ్వర్రావు వగైరా
పిప్పర - వాద్లు
తిప్పిరిశెట్టి నారాయణమూర్తి వగైరా
ముగ్గుళ్ల - ప్రతివాద్లు

ది 7-10-63 తేదీని ప్రతివాద్లు తాలూకు వేలం కాబోయే స్థిరాస్తి వైనం

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లి గూడెం తాలూకా గణపవరం సబ్ రిజిస్ట్రారుడులో చేరిన ముగ్గుళ్ళ గ్రామం తాలూకు ప్రతివాద్లు తా॥ యిల్లు స్థలముకు హద్దులు.

తూర్పు లోకం వెంకటామయ్య తాలూకు యిల్లు సుమారు గ 18 లు.

పడమర లోకం శీతారామయ్య యిల్లు సుమారు 18 గజములు.

ఉత్తరం తిప్పిరిశెట్టి రామచంద్ర్రావు లోకం శీతారామయ్య యిళ్ళ స్థలములు గ 15 లు.

దక్షిణం రాజవీధి సుమారు గ 15లు

ఈ హద్దులమధ్య సుమారు చ. గ. 270 లు స్థలమున్ను యిందులో వున్న తాటియాకుల యింటిలోను తూర్పు వైపు ప్రతివాద్లు తా॥ సగంవంతు యిల్లా స్థలమున్నూ కోర్టువారి కిమ్మతు
రు. 1500/-

కొండూరి సూర్యనారాయణగారు B.A.
వాద్లు ప్లీడరు

—:0:—

## ప్రకటన

గుంటూరు డి॥ మునసబు కోర్టులో
O. S. 776/1946 E. P. 477/62
శ్రీరంగరాజ భట్టరు వెంకట భట్టరు
అయ్యవారు 2 వాది
and
కుంచనపల్లి వెంకట సత్యనారా
యణరావు వగయిరాలు - ప్రతివాదులు

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 30-9-63 తేదీన సదరు కోర్టువారు వేలం వేయుదురు.

గుంటూరు డి॥ మంగళగిరి సబు డి॥లో చేరిన కుంచనపల్లి గ్రామము లోని నెం. 962 రు పట్టా దాఖలా డి॥ నెం॥ 15 రు A గుర్తు బావతు య 2-63 సెంట్లు మింజా మె పడమరవైపు ప్రతివాదులకు శాశ్వతపు హక్కుగల వద్దిచేను అనే పేరుగల య 1-33⅓ సెంట్లకు హద్దులు.

తూర్పు 2 వాది తాలూకు భూమి

దక్షిణం శ్రీరంగ రాజభట్టరు పెద శ్రీవత్స చిహ్నభట్టరు భూమి.

పడమర వల్లభజోశ్యుల శీతారామయ్య వగయిరాల భూమి.

ఉత్తరం పొలిమేర

యీ హద్దులమధ్య య 1-33⅓సెంట్లు మెరకభూమి- సదరు భూమిమీద సం॥ రం॥ 1కి రు. 12-8-0 ల చొప్పున యీ వాదికి శాశ్వతంగా చెల్లించవలసిన మక్తాకు లోబడి కిమ్మతు రు. 1325-00

కోటంరాజు వెంకటసుబ్బారావుగారు
డిక్రిహోల్డరు అడ్వొకేటు